క్లుప్తంగా

యాదగిరిగుట్ట తహసీల్దార్‌గా శ్రీనివాసరాజు

యాదగిరిగుట్ట రూరల్‌: యాదగిరిగుట్ట తహసీల్దార్‌గా సీహెచ్‌. శ్రీనివాసరాజు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నారాయణపురం మండలంలో పనిచేస్తున్న ఆయనను ప్రభుత్వం యాదగిరిగుట్టకు బదిలీ చేసింది. యాదగిరిగుట్టలో విధులు కొనసాగించిన రాము భూక్యాను సెక్రటేరియట్‌కు రిలీవ్‌ చేశారు.

పరిహారం చెల్లించాలి

రాజాపేట: తమకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన రైతులు సోమవారం కలెక్టర్‌ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. గంధమల్ల ప్రాజెక్టు నుంచి కుడికాల్వ ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు గ్రామంలో భూసేకరణ చేపట్టారని, రైతుల నుంచి తీసుకున్న భూమికి నష్టపరిహారం మాత్రం ఏళ్లు గడుస్తున్నా చెల్లించడంలేదని వాపోయారు. భూమి ధరణి పోర్టల్‌లో ఫ్రీజ్‌ కావడంతో రైతుబంధు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మీస బాలమల్లయ్య, కీర్తి నాగేష్‌, నంగునూరి లక్ష్మీనారాయణ, గుమ్ముల ప్రభాకర్‌, బింగి ఐలయ్య, పెండెం ప్రభాకర్‌ ఉన్నారు.

విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం ప్రధానం



మందులు పంపిణీ చేస్తున్న వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్‌: విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం ఎంతో ప్రధానమని మున్సిపల్‌ చైర్మన్‌ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్‌ పట్టణ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత, లక్కారంలోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు దివీస్‌ పరిశ్రమ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య పరీక్షలు చేశారు. అనంతరం బ్యాగులు, నోట్‌పుస్తకాలు, షూస్‌, వాటర్‌ బాటిళ్లు, హార్లిక్స్‌ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌ బొడిగె అరుణబాలకృష్ణ, దివీస్‌ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, వెంకటేశ్వర్లు, సాయికృష్ణ ఉన్నారు.

సృజనారెడ్డికి గోల్డ్‌ మెడల్‌ ప్రదానం



గోల్డ్‌ మెడల్‌ అందుకుంటున్న సృజనారెడ్డి

భువనగిరి: పట్టణానికి చెందిన ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్‌ రఘుపతిరెడ్డి కుమార్తె డాక్టర్‌ కొప్పుల సృజనారెడ్డికి ఉస్మానియా మెడికల్‌ కళాశాలలో సోమవారం గోల్డ్‌ మెడల్‌ ప్రదానం చేశారు. అబ్‌స్టెట్రిక్స్‌ అండ్‌ గైనకాలజీ పీజీ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈమేరకు కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ వైస్‌ చాన్సలర్‌ డాక్టర్‌ కరుణాకర్‌రెడ్డి గోల్డ్‌ మెడల్‌ అందజేశారు. కార్యక్రమంలో ఉస్మానియా మెడికల్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ శశికళారెడ్డి, ఉస్మానియా జనరల్‌ ఆస్పత్రి సూపరింటెండెంట్‌ డాక్టర్‌ బి నాగేందర్‌, డాక్టర్‌ రఘుపత్తిరెడ్డి ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణపై అవగాహన

తుర్కపల్లి: సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, ప్రజలు సహకరించాలని ఎస్‌ఐ రాఘవేందర్‌గౌడ్‌ కోరారు. సోమవారం తుర్కపల్లి మండలంలోని బద్దూతండా, ముల్కలపల్లి గ్రామాల్లో సైబర్‌ నేరాలు, శాంతి భద్రతల పరిరక్షణపై అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు బద్దూతండా సర్పంచ్‌ సురేశ్‌నాయక్‌ రూ.లక్ష, ముల్కలపల్లి సర్పంచ్‌ మల్లప్ప రూ.50 వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌, గిద్దె కరుణాకర్‌, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, భాస్కర్‌నాయక్‌ పాల్గొన్నారు.

బస్‌పాస్‌ మేళా

చౌటుప్పల్‌: నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్‌డిపో ఆధ్వర్యంలో సోమవారం చిన్నకొండూర్‌ గ్రామంలో దివ్యాంగుల బస్‌పాస్‌ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ బక్క స్వప్నశ్రీనాథ్‌ మాట్లాడుతూ దివ్యాంగులు రాయితీ బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బస్‌పాస్‌ ఇన్‌చార్జ్‌ రామచంద్రం, యాదయ్య, కొమ్ము గణేష్‌ పాల్గొన్నారు.

కొయ్యలగూడెం చేనేత సంఘం వార్షిక సభ

చౌటుప్పల్‌: మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని చేనేత సహకార సంఘంలో సోమవారం 72వ వార్షిక, 78వ సాధారణ మహాసభ నిర్వహించారు. సంఘం పర్సన్‌ ఇన్‌చార్జ్‌ గడ్డం జయశంకర్‌ సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ, సంఘం ప్రతినిధులు గుర్రం వెంకటేశ్వర్లు, కర్నాటి పారిజాత, ఏలె భాస్కర్‌, పొట్టబత్తిని ఉపేందర్‌, జెల్ల వెంకటేశం, రవ్వ సంతోష్‌, మాచర్ల ఈశ్వరమ్మ, పొట్టబత్తిని హరేకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను తిరుగులేని శక్తిగా మార్చాలి



బీబీనగర్‌: ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



వలిగొండ: ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి

- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

బీబీనగర్‌: ప్రజల సంక్షేమం కోసం కష్టపడుతున్న బీఆర్‌ఎస్‌ పార్టీని తిరుగులేని శక్తిగా తయారు చేయాలని విద్యుత్‌ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బీబీనగర్‌ మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్‌ఎస్‌ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల పట్ల బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తిరుగుబాటు మొదలవుతున్నందున మోదీ ఆందోళన చెందుతున్నారన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో నూతన పీహెచ్‌సీ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీచైర్మన్‌ సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎంపీపీ సుధాకర్‌ గౌడ్‌, జెడ్పీటీసీ ప్రణీతాపింగళరెడ్డి, సర్పంచ్‌ భాగ్యలక్ష్మి, రైతు సమితి మండల కోఆర్డినేటర్‌ జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్‌ చైర్మన్‌ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

వలిగొండ: పేద ప్రజల ఆరోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని విద్యుత్‌ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం వలిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.కోటి 56 లక్షలతో చేపట్టిన నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్‌ ఎలిమినేటి సందీప్‌ రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, కలెక్టర్‌ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్‌ దీపక్‌ తివారీ, డీసీపీ రాజేశ్‌ చంద్ర, జిల్లా వైద్యాధికారి మల్లికార్జున్‌రావు, జిల్లా అదనపు వైద్యాధికారి యశోధ, డాక్టర్‌ సుమన్‌ కళ్యాణ్‌, పంచాయతీ రాజ్‌ అధికారులు వెంకటేశ్వర్లు, గిరిధర్‌, ఎంపీపీ నూతి రమేష్‌, సర్పంచ్‌ బొల్ల లలితా శ్రీనివాస్‌, ఎంపీటీసీలు పలుసం రమేష్‌, కుందారపు యశోధ కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, నాయకులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



జ్యోతిర్లింగం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్‌: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌ పట్టణ కేంద్రంలో శ్రీసోమనాథ క్షేత్రం ఆధ్వర్యంలో చేపట్టిన జ్యోతిర్లింగం నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవ కార్యక్రమాల కోసం కొంత సమయం వెచ్చించాలని తెలిపారు. సోమనాథ క్షేత్రానికి అవసరమైన మేరకు సహకారాన్ని అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, సందగళ్ల విజయ, అధ్యక్షుడు బడుగు నర్సింహ, ఉపాధ్యక్షుడు సుభాష్‌, కార్యదర్శి గట్టు ప్రభాకర్‌, సీహెచ్‌.రవీందర్‌, అప్పిడి రాంరెడ్డి, కొమిరెల్లి శంకర్‌రెడ్డి, బడుగు సావిత్రమ్మ, బీజేపీ నాయకులు బడుగు మాణిక్యం, మొగుదాల రమేష్‌గౌడ్‌, సందగళ్ల సతీష్‌గౌడ్‌ తదితరులు ఉన్నారు.



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న చిలువేరు రాజమల్లారెడ్డి

ఆలయానికి విరాళం

బొమ్మలరామారం: మండలంలోని సోలిపేట గ్రామంలో హనుమాన్‌ ఆలయ నిర్మాణానికి సీనియర్‌ జర్నలిస్టు చిలువేరు రాజమల్లారెడ్డి సోమవారం రూ.1,01,116లను సర్పంచ్‌ పుడూరు నవీన్‌ గౌడ్‌కు విరాళంగా అందజేశారు. దాతలు ఆలయ అభివృద్ధికి తమ వంతు సాయంగా అందించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన స్థలాన్ని కాపాడాలి



మున్సిపల్‌ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, పాల్గొన్న వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్‌: పట్టణ కేంద్రంలోని చిన్నకొండూర్‌ రోడ్డులో ఉన్న దొరవారి ఇంటి ఎదుట ఆక్రమణకు గురైన కచ్చీర్‌ స్థలాన్ని కాపాడాలని డిమాండ్‌ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్‌ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మున్సిపల్‌ కార్యదర్శి బండారు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ పాష మాట్లాడుతూ ఇటీవల కొంతమంది అక్రమార్కులు తప్పుడు పత్రాలతో కచ్చీర్‌ స్థలాన్ని కబ్జా చేసి ప్లాట్లుగా మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అధికార యంత్రాంగం స్పందించి కచ్చీర్‌ స్థలాన్ని కాపాడాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాకు మున్సిపల్‌ చైర్మన్‌ వెన్‌రెడ్డి రాజు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ చైర్మన్‌ బత్తుల శ్రీశైలం, సీపీఎం నాయకులు దండ అరుణ్‌కుమార్‌, బత్తుల లక్ష్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, చింతకింది పాండు, పాశం రామరాజు, బత్తుల దాసు, దేప రాజు, తొర్పునూరి మల్లేషం, లక్ష్మయ్య, నర్సింహ, ధర్మయ్య, శ్రీను, రమేష్‌ పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



మహబూబ్‌పేట గ్రామంలో వ్యవసాయ బావిని పరిశీలిస్తున్న సూదగాని హరిశంకర్‌ గౌడ్‌

యాదగిరిగుట్ట రూరల్‌: అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌ గౌడ్‌ అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని మహబూబ్‌పేట గ్రామంలో ఈదురు గాలులతో పశువుల పాక కూలిపోయిన రైతు ఆరె జంగయ్య వ్యవసాయ పొలాన్ని సోమవారం పరిశీలించారు. రైతు కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్‌ గౌడ్‌, పడాల శ్రీనివాస్‌, కిసాన్‌ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్‌ మోహన్‌ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటిపల్లి సత్యం, జిల్లా కోశాధికారి అచ్చయ్య, మండల అధ్యక్షుడు కర్లెం శ్రీనివాస్‌ గౌడ్‌, కిసాన్‌ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌ రెడ్డి, పుల్లె నరేష్‌, చంద్రమౌళి, శ్రీధర్‌ రెడ్డి, పాండురంగా రెడ్డి ఉన్నారు.

రామన్నపేటలో కాంగ్రెస్‌ శ్రేణుల నిరసన దీక్ష



దీక్ష చేస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

రామన్నపేట: ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్‌ పార్టీ నాయకులు సోమవారం రామన్నపేటలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్‌ నాయకులు సాల్వేరు అశోక్‌, ఎండీ జమీరోద్దిన్‌ మాట్లాడుతూ రాహుల్‌గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక బీజేపీ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. మోదీ అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. కార్యక్రమంలో మహ్మద్‌ ఎజాజ్‌, గురుకు శివ, మోటె స్వామి, మహ్మద్‌ మహబూబ్‌అలీ, బట్టె సంతోష్‌, సంగిశెట్టి బాబు, మహేశ్వరం అశోక్‌, మేడి శంకరయ్య, మహ్మద్‌ ఇంతియాజ్‌, బట్టె కృష్ణమూర్తి, నోముల లింగస్వామి, ఐలాపురం సోమయ్య, మాంద్ర సత్తి, నకిరేకంటి భిక్షం, గాదె నర్సింహ, ఎల్లయ్య, సురేష్‌, సలీం, రాములు, నర్సింహ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ ఎదుట నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు

భువనగిరిటౌన్‌: అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్‌ చేస్తూ సోమవారం కలెక్టరేట్‌ ఎదుట తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పైళ్ల యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొల్లూరు రాజయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యలు పరిష్కరించకపోవడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు దయాకర్‌, కొమరయ్య, అంజయ్య, ఏశాల అశోక్‌, సబిత, లక్ష్మీపతి ఉన్నారు.

పంట నష్టం పరిశీలన

మోటకొండూర్‌: మండలంలో ఆదివారం కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను సోమవారం మండల ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా చామాపూర్‌, చాడ, తేర్యాల, చందేపల్లి, మోటకొండూర్‌, గిరిబోయినగూడెం, ఆరేగూడెం గ్రామాల్లో 101మంది రైతులకు చెందిన 192ఎకరాల వరి, 23మంది రైతులకు చెందిన 142ఎకరాల్లో మామిడి తోట నష్టపోయినట్లు గుర్తించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సుజాత, గీత, బొంగు పుల్లయ్య, ఏనుగు అంజిరెడ్డి, నర్సింహారెడ్డి తదితరులున్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలో ఆదివారం కురిసిన వడగండ్ల వానకు వరి ధాన్యం, మామిడి కాయలు రాలిపోయాయి. ఆత్మకూరు(ఎం), సింగారం, కొరటికల్‌, మొరిపిరాల, పోతిరెడ్డిపల్లి, పారుపల్లి, పల్లె పహాడ్‌, రహీంఖాన్‌పేటలో భారీగా నష్టం వాటిల్లింది. సోమవారం మండల వ్యవసాయ అధికారి శిల్ప నష్టపోయిన పంటలను పరిశీలించారు.

పంట రుణాలు చెల్లించాలి

అడ్డగూడూరు: రైతులు పంట రుణాలు సకాలంలో చెల్లించి రెన్యూవల్‌ చేసుకోవాలని సింగిల్‌ విండో చైర్మన్‌ పొన్నాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బైరెడ్డి అశోక్‌రెడ్డి, మానుపాటి భిక్షం, పోగుల నర్సిరెడ్డి, వేముల భిక్షం, అంబటి జోస్నమ్మ, కడారి శ్రీశైలం, కొప్పుల నిరంజన్‌రెడ్డి, వీరస్వామి, సీఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

రామన్నపేట: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం అన్నారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన మండల మహిళా సమాఖ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల సమాఖ్య సభ్యులను, వీఓ, వీఓఏలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, ఏపీడీ బోజప్ప, ఏపీఎం రమణ, రాంప్రసాద్‌, అధ్యక్షురాలు రేణుక, డీఎంజీలు మాధవి, బాలరాజు, సీసీలు నర్సింహ, నర్సిరెడ్డి, బాబు, మహేష్‌ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న దశరథ

భువనగిరి: భువనగిరి పట్టణాభివృద్ధికి నిధులు కేటాయించాలని బీజేపీ ఫ్లోర్‌లీడర్‌ మాయ దశరథ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి జగదీశ్‌రెడ్డికి స్థానికంగా వినతిపత్రం అందజేశారు. వారిలో కౌన్సిలర్లు రత్నపురం బలరాం, విజయకుమార్‌, జనగాం కవిత నర్సింహాచారి ఉన్నారు.

ఉపాధి హామీపై సామాజిక తనిఖీ



మాట్లాడుతున్న ఎంపీపీ నరాల నిర్మల

భువనగిరి: భువనగిరి మండల పరిషత్‌ కార్యాలయం ఆవరణలో సోమవారం 2019 నవంబర్‌ నుంచి 2022 మార్చి వరకు నిర్వహించిన ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఎంపీపీ నరాల నిర్మల మాట్లాడుతూ మొత్తం రూ.15.56 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. కూలీలు పనిచేసినవి రూ. 11.62 కోట్లు ఉండగా మెటీరియల్‌ వర్క్‌కు రూ.3.93 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ మందడి ఉపేందర్‌రెడ్డి, అడిషనల్‌ డీఆర్‌డీఓ నాగిరెడ్డి, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, వైస్‌ ఎంపీపీ సంజీవరెడ్డి, విజిలెన్స్‌ అధికారి ఆదిత్యవర్ధన్‌, అసిస్టెంట్‌ విజిలెన్స్‌ అధికారి అంజన్‌రెడ్డి, క్వాలిటీ కంట్రోల్‌ ఇంజనీర్‌ ఫస్సియుద్దీన్‌, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, ఏపీఓ పాల్గొన్నారు.

నిలిచిన బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి

భువనగిరి: నిలిచిన ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్‌ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి పట్టణంలో నిర్వహించిన జిల్లా ఆఫీస్‌ బేరర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఎయిడెడ్‌ ఉపాధ్యాయుల వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మిర్యాల దామోదర్‌, ప్రధాన కార్యదర్శి యాదయ్య, కోశాధికారి ఇటికాల మల్లేశం, లక్ష్మి, వెంకటాచారి, స్వామి, ముత్యాలు, వెంకట్‌రెడ్డి, రవికుమార్‌, మమత, రమణరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కుల పంపిణీ

గుండాల: మండలంలోని తుర్కలశాపురం గ్రామానికి చెందిన కొర్న దేవయ్య, కొర్న స్వామి, సురిగాల భిక్షం, బీసు సారమ్మ, జక్కుల స్వరూపలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులను సోమవారం బీఆర్‌ఎస్‌ నాయకులు స్థానికంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరేష్‌, పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌ ఇమ్మడి దశరథ గుప్తా, మోత్కూరు మార్కెట్‌ డైరెక్టర్‌ వంగూరి మల్లయ్య, సర్పంచ్‌ జక్కుల భిక్షమయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలోని మల్కాపూర్‌ గ్రామానికి చెందిన బాలయ్యకు, బద్దూతండాకు చెందిన గుగులోత్‌ విల, గుగులోత్‌ కోమటి, వేలు, హన్మంత్‌, మాదాపూర్‌కు చెందిన ధానవత్‌ లలిత, కడీలబావికి చెందిన పసుల కల్పన, సంగ్యాతండాకు చెందిన లలిత, గంధమల్ల గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్‌కు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులను సోమవారం స్థానికంగా ఎంపీపీ భూక్యా సుశీల పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్‌ చైర్మన్‌ నర్సింహారెడ్డి, సెక్రటరీ జనరల్‌ శాగర్ల పరమేశ్‌యాదవ్‌, మార్కెట్‌ కమిటీ డైరెక్టర్‌ బద్దూనాయక్‌, మాజీ సర్పంచ్‌ హరినాయక్‌, నాయకులు భాస్కర్‌ నాయక్‌, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన దొండ యాదయ్యకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కును మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ యాకూబ్‌ రెడ్డి, మదర్‌ డెయిరీ డైరెక్టర్‌ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి సోమవారం స్థానికంగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ దండబోయిన మల్లేష్‌, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్‌ కొండా సోంమల్లు, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్‌, కార్యదర్శి శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

రామన్నపేట: పట్టణానికి చెందిన మోటె పద్మ, ఉగ్గె రాజు, బికాసబేగలకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.1,96,000 విలువ గల చెక్కులను సోమవారం స్థానికంగా బీఆర్‌ఎస్‌ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, ఎంపీటీసీ గొరిగె నర్సింహ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ పొడిచేటి కిషన్‌, రామిని రమేష్‌, జాడ సంతోష్‌, బొడ్డు అల్లయ్య, బాలగోని శివ, ఆముద లక్ష్మన్‌, అస్లాం బేగ్‌, అక్కెనపల్లి ప్రవీన్‌, అమర్‌, కృష్ణ, ఉపేందర్‌, ఖదీర్‌, లింగస్వామి రాము పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లది కీలకపాత్ర



సన్మానం పొందిన సర్పంచులు, కార్యదర్శులు

భూదాన్‌పోచంపల్లి: గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత అన్నారు. జిల్లా ఉత్తమ అవార్డులు పొందిన శివారెడ్డిగూడెం, జలాల్‌పురం, సాయినగర్‌ సర్పంచులు పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, పర్నె రజిత మల్లారెడ్డి, గాని శోభదాసుగౌడ్‌లను సోమవారం మండల పరిషత్‌ కార్యాలయంలో సన్మానించారు. మండల ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికైన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మెమొంటో, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్‌, ఎంపీడీఓ బాలశంకర్‌, సూపరింటెండెంట్‌ చంద్రమౌళి, ఎంపీఓ మాజిద్‌, పీఏసీఎస్‌ చైర్మన్‌ కందాడి భూపాల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్‌ రావుల శేఖర్‌రెడ్డి, సర్పంచుల, ఎంపీటీసీల ఫోరమ్‌ అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్‌, మార్కెట్‌ కమిటీ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

→ చట్టసభల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

భువనగిరిటౌన్‌: చట్టసభల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు కోరారు. ఈమేరకు సోమవారం భువనగిరికి వచ్చిన మంత్రి జగదీశ్‌రెడ్డిని ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు.

→ ఏపీఎస్‌ఈబీ రూల్స్‌ అమలు చేయాలి

భువనగిరి: ఆర్టిజన్‌ కార్మికులకు ఏపీఎస్‌ఈబీ నిబంధనలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ విద్యుత్‌ ఎంప్లాయీస్‌ యూనియన్‌ హెచ్‌- 82 జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మంత్రి జగదీశ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం కమిటీ జిల్లా కార్యదర్శి భాస్కర్‌ నాయక్‌ మాట్లాడారు.

→ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

గుండాల: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి కొడపర్తి వెంకటేష్‌ తన తండ్రి అయిలయ్య జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో కొడపర్తి పుల్లమ్మ, మండల కోఆప్షన్‌ సభ్యుడు ఎండీ షర్ఫోద్దీన్‌, ప్రధానోపాధ్యాయుడు ఐతరాజు గిరివర్ధన్‌, కొడపర్తి భాస్కర్‌ పాల్గొన్నారు.

→ విద్యార్థినులకు పరిశుభ్రతపై అవగాహన

గుండాల: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం వ్యక్తిగత పరిశుభ్రతపై డాక్టర్‌ హైమావతి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం స్వర్ణలత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు షమీమ్‌, యాకుపాషాబేగం, అంగన్‌వాడీ టీచర్‌ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

→ పోషకాహారంతో ఆరోగ్యం

రామన్నపేట: సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలమని సీడీపీఓ శాగంటి శైలజ అన్నారు. సోమవారం సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోషకాహారం, రక్తహీనత సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనా, రత్న, సూపర్‌వైజర్‌ హేమలత, టీచర్లు పాల్గొన్నారు.

→ పౌష్టికాహారంపై అవగాహన

రాజాపేట: పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్‌ ఆడెపు ఈశ్వరమ్మ, మండల వైద్యాధికారి డాక్టర్‌ భరత్‌కుమార్‌ అన్నారు. రాజాపేట మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఐసీడీఎస్‌ ఆధ్వర్యంలో పోషణ్‌ పక్వాడా కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్‌ రమణ, ప్రధానోపాధ్యాయులు మహేందర్‌ రెడ్డి, మల్లెమాల, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వలిగొండ: పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని మహిళా శిశు సంక్షేమ అధికారిణి గోద ధనమ్మ అన్నారు. సోమవారం వలిగొండ మండల కేంద్రం ఆవాస గ్రామం మల్లెపెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమ్మ రాజు, అంగన్‌వాడీ టీచర్‌ నిర్మల, యాదమ్మ పాల్గొన్నారు.

→ బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

భువనగిరి: మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన దోమ్మాట ఆంజనేయులు సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ పీఏసీఎస్‌ డివిడెండ్‌ నిధి నుంచి బాధిత కుటుంబానికి రూ.30 వేల ఆర్థికసాయాన్ని చైర్మన్‌ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు ఉన్నారు.

→ విజయోత్సవ కరపత్రాలు విడుదల

మోత్కూరు: ఈ నెల 30న నిర్వహించనున్న శ్రీవీర హనుమాన్‌ విజయోత్సవ ర్యాలీ కర పత్రాలను సోమవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మోత్కూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ వంగాల జానకి రాంరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహేందర్‌, గుండు శ్రీను, బిళ్లపాటి గోవర్ధన్‌రెడ్డి, గునగంటి శ్రీధర్‌, వివేక్‌, భాను, శేఖరాచారి పాల్గొన్నారు.

→ కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

ఆలేరురూరల్‌: మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన ఇక్కిరి రాణి, జూకంటి మౌనికలకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం ఎంపీటీసీ జూకంటి అనురాధ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆమె వెంట సర్పంచ్‌ కట్టా సమరసింహారెడ్డి, ఉపసర్పంచ్‌ నీల రామన్న, వీఆర్‌ఏ చక్రపాని, వెంకటేశ్వర్లు, రమేష్‌, మాధవరెడ్డి, శ్రావణ్‌, యాదగిరి తదితరులున్నారు.

→ విద్యార్థులు సమాజసేవలో ముందుండాలి

వలిగొండ : విద్యార్థులు సమాజసేవలో ముందుండాలని కేర్చిపల్లి సర్పంచ్‌ మద్దెల మంజుల అన్నారు. మండల కేంద్రంలోని ప్రగతి డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్‌ యూనిట్‌1 విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం కెర్చిపల్లిలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ రమణ, పీఓ ధనుంజయ్య, ఉపాధ్యాయులు శ్రీశైలం, వెంకటేశం, ప్రణయ్‌ కుమార్‌, గోపి, దయాకర్‌ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

→ ఎల్‌బీ నగర్‌ చౌరస్తాకు శ్రీకాంతాచారి నామకరణం చేయడం హర్షణీయం

మోత్కూరు: హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్‌ చౌరస్తాకు తెలంగాణ మలి ఉద్యమ తొలి అమరుడు మోత్కూరు మండలం పొడిచేడు గ్రామానికి చెందిన కాసోజు శ్రీకాంతాచారి పేరు నామకరణం చేస్తూ మంత్రి కేటీఆర్‌ ప్రకటించడం హర్షణీయమని మోత్కూరు వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ యాకుబ్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర సాధనలో శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిదని, ఆయన పేరు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుందని పేర్కొన్నారు.

→ 12వ రోజుకు చేరిన లప్పానాయక్‌ తండావాసుల దీక్ష

యాదగిరిగుట్ట రూరల్‌: బస్వాపురం రిజర్వాయర్‌లో సర్వస్వం కోల్పోతున్న తమను ప్రభుత్వం పట్టించుకోవాలని మండలంలోని లప్పానాయక్‌ తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిహారం, పునరావాసం కల్పించాలని కోరుతూ తండావాసులు చేపట్టిన నిరసన దీక్ష సోమవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు ఆర్‌అండ్‌ఆర్‌ ప్యాకేజీని అందించి, నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ బుజ్జి శంకర్‌, ఉపసర్పంచ్‌ మంక్యానాయక్‌, బిచ్చానాయక్‌ పాల్గొన్నారు.

→ శ్రీరామలింగేశ్వర స్వామి కల్యాణం

వలిగొండ: మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అనుబంధ దేవాలయంలో సోమవారం శ్రీపార్వతీ సమేత శ్రీ పంచముఖ రామలింగేశ్వర స్వామివారి కల్యాణం జరిపించారు. అంతకుముందు రుద్రహోమం, శ్రీసూక్త హోమం, మహాపూర్ణాహుతి, త్రిశూల స్నానం, పుష్పయాగం, పవళింపు సేవ, నీరాజన మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జయరామయ్య, విగ్రహాల దాత పద్మా భూపాల్‌ గౌడ్‌ దంపతులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్బన్‌కాలనీ రైల్వే గేట్‌ సమస్య పరిష్కరించాలి



సంతకాల సేకరణ పత్రాలు అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్‌: అర్బన్‌కాలనీకి వెళ్లే రైల్వే గేట్‌ సమస్యను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్‌ డిమాండ్‌ చేశారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ పత్రాలను అదనపు కలెక్టర్‌ శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. వారిలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత తదితరులు ఉన్నారు.

31న ఆత్మీయ సమ్మేళనం

మోత్కూరు: మోత్కూరు మండల కేంద్రంలో ఈ నెల 31న జరిగే బీఆర్‌ఎస్‌ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్‌ కోరారు. సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ యాకూబ్‌ రెడ్డి, మదర్‌ డెయిరీ డైరెక్టర్‌ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణాచారి, వైస్‌ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్‌ సోంమల్లు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాంపాక నాగయ్య, కడమంచి వస్తాద్‌, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణుమూర్తి, అనిత పాల్గొన్నారు.